RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

8 నవంబర్ 2022

మంగళవారం | మేడ్చల్
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
సంపుటి : 5, సంచిక :250
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



స్టాఫ్ రిపోర్టర్లు కావలెను...

శుభ తెలంగాణ దిన పత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.8142325167



## మా ఓటు బ్యాంక్ బీజేపీకి టర్న్ అయ్యింది



**నల్గొండ (శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల ఫలితంపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి మరోసారి స్పందించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అంగబలం.. అర్థబలంతో ఖూనీ చేశాయని మీడియా సమావేశంలో మండిపడ్డారు. రెండు

వివరాలు 2లో..

## రాష్ట్రంలో 14 మంది అడిషనల్ కలెక్టర్ల బదిలీ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్రంలో 14 మంది అడిషనల్ కలెక్ట ర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. నల్గొండ అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మను వికా రాబాద్ బదిలీ చేయగా.. ఆయన స్థానంలో కుష్బూ గుప్తాను నియమించిం ది. బీ రాహుల్‌ను మంచిర్యాల అడిషన ల్ కలెక్టర్‌గా నియమించింది. మయాంక్ మిట్టల్‌ను నారాయణపేట అడిషనల్ కలెక్టర్ గా నియమించగా.. అక్కడ పనిచేస్తున్న కందూరి చంద్రారెడ్డిని అడ్మినిస్ట్రేటివ్

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ట్విట్టర్ అకౌంట్ బ్లాక్ చేయాండి




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీకి బెంగళూరు కోర్టు షాక్ ఇచ్చింది. ఆ పార్టీ ట్విట్టర్ అకౌంట్‌తో పాటు భారత్ జోడో ట్విట్టర్ అకౌంట్‌నూ తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో కేజీఎఫ్ 2 సాంగ్స్ ప్లే చేశారని మ్యూజిక్ సంస్థ వేసిన

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పేరు మార్పుపై టీఆర్ఎస్ పబ్లిక్ నోటీస్..!

- జాతీయ పార్టీ గుర్తింపు ప్రక్రియలో భాగమేనని సమాచారం
- కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకే ప్రకటన
- పార్టీ చీఫ్ కేసీఆర్ పేరుతో స్థానిక పత్రికల్లో ప్రచురణ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పేరును భారత్ రాష్ట్ర సమితిగా మార్చాలని ప్రతిపాదిస్తూ సోమవారం టీఆర్ఎస్ పార్టీ బహిరంగ ప్రకటనను జారీ చేసింది. గత నెల దసరా పర్వదినం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీని బీఆర్ఎస్‌గా మారుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసి.. కాపీని ఎన్నికల సంఘానికి సైతం అందజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ పేరుపై ఏవైనా అభ్యంతరాలుంటే నెల రోజుల్లోపు సెక్రెటరీ (పొలిటికల్ పార్టీ), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వాచన్ సదన్, అశోకా రోడ్, న్యూఢిల్లీ అడ్రస్‌కు కారణాలతో సహా అభ్యంతరాలను పంపాలని పబ్లిక్ నోటీసులో పేర్కొన్నారు.

## విద్యాశాఖ మంత్రి వచ్చి నాతో మాట్లాడాలి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ నియామకాల భర్తీని పర్యవేక్షించే 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ తమిళిసై లేఖ రాశారు. రాజ్ భవన్ కు వచ్చి ఈ బిల్లు గురించి తనతో చర్చించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఆమె సూచించారు. గత 8 సంవత్సరాలుగా వర్సిటీల్లో రిక్రూట్మెంట్స్‌ఎందుకు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. రిక్రూట్మెంట్స్ చేస్తే ఎలా చేస్తారు ? లోకల్ అభ్యర్థులకు ఎంతమేరకు ప్రాధాన్యత ఉంటుంది ? కేటగిరీల విభజన ఎలా ఉంటుంది ? అనే అంశాలపై రాష్ట్ర సర్కారును గవర్నర్ వివరణ కోరారు. యూజీసీ గైడ్ లైన్స్ ప్రకారం రిక్రూట్మెంట్స్ చేయాల్సిన అవసరం ఉందని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మధ్యలో ఎన్నికల కోడ్ వస్తే వర్సిటీల్లో నియామక ప్రక్రియలు నిలిచిపోయే అవకాశం ఉందని గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు' ఏర్పాటుకు సంబంధించిన అంశంపై గవర్నర్ తమిళిసై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)కి కూడా లేఖ రాశారు.యూనివర్సిటీల ఉద్యోగ ఖాళీలను కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయడం చెల్లుబాటు అవుతుందా ? కాదా ? అనే దానిపై యూనివర్సిటీ గ్రాంట్స్

వివరాలు 2లో..



## మోడీ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేశారు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడులో మోడీ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ రేవం త్ రెడ్డి మండిపడ్డారు. డబ్బు, మద్యం, అధికార దుర్వినియోగంతో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేలా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోం దని..కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా

వివరాలు 2లో..

## తెలంగాణలో ముగిసిన భారత్ జోడో యాత్ర



### రాహుల్ గాంధీకి అడుగడుగునా జన నీరాజనం

**హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 23న తెలంగాణలోకి ప్రవేశించిన భారత్ జోడో యాత్రకు24 నుంచి 26 వరకు విరామం ఇచ్చారు. 27 నుంచి తిరిగి యాత్ర ప్రారంభం కాగా నవంబర్ 4వ తేదీన మరోసారి యాత్రకు విరామం ప్రకటించారు. సోమవారం నాడు మద్నూర్ మండలం మెనూరు వద్ద భారీ బహిరంగ సభతో తెలంగాణలో యాత్ర ముగిసింది. సోమవారం

వివరాలు 2లో..

## క్లీన్ చిట్ వచ్చాకే భారత్ జోడో యాత్రలో పాల్గొంటా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ పార్టీ తనకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయంపై ఆ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. షోకాజ్ నోటీసుకి తాను రెండు రోజుల క్రితమే

వివరాలు 2లో..

## రాజకీయాల కోసం కోర్టులను వేదిక చేసుకోవద్దు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** MLAల కొనుగోలు కేసులో వాదనల సందర్భంగా సుప్రీం కోర్టు జస్టిస్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి వస్తున్న కేసులపై జస్టిస్ గవాయి అసహనం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ నుంచి వస్తున్న కేసులన్నీ రాజకీయ పరమైనవేనన్నారు. తమ రాజకీయాల కోసం కోర్టులను వేదిక చేసుకో వడం సరికాదన్నారు. సుప్రీంకోర్టులో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుపై విచారణ జరిగింది. నిందితుల బెయిల్ పిటిషన్లు హైకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లుత్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. తమ హక్కులను కాపాడుకునేందుకు నిందితులు

వివరాలు 2లో..

## నేషనల్ హైవే పనులు వేగవంతం చేయాలి..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మెదక్ – సిద్ధిపేట నేషనల్ హైవేకు సంబంధిం చిన భూసేకరణ వేగవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే వెళ్లే గ్రామాల వద్ద నాలుగు లైన్ల రోడ్లు, స్ట్రీట్ లైట్స్, సైడ్ డ్రైన్లు, రేలింగ్, ఫుట్‌పాత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఆర్అండ్‌బీ

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
8 నవంబర్ 2022
www.subhatelangana.in



## కేసీఆర్ దేశ రాజకీయాలకు మలుపు



**కూకట్ పల్లి, ):** మునుగోడు గెలుపు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ రాజకీయాలకు గ్రీన్ సిగ్నల్ గా భావిస్తున్నామని యువజన నాయకులు నాయినేని అభిలాష్ రావు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయం సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ నేతల అహంకారానికి మునుగోడు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, బీజేపీ కుటిల రాజకీయాలను మానుకోవాలని అన్నారు. మునుగోడు అభ్యర్థి కుడుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘనవిజయనికి కృషి చేసిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా గెలుపు కోసం భాగస్వాములైన తెలంగాణ రాష్ట్ర నాయకులకు, కార్యకర్తలకు, మునుగోడు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## తెదేపాకు పూర్వ వైభవం వస్తుంది



**కూకట్ పల్లి, :** తెలంగాణ తెలుగుదేశం పార్టీకి పూర్వవైభాన్ని తీసుకు వచ్చేందుకు శాయశక్తులా కృషి చేసేందుకు పని చేస్తామని శేరిలింగంపల్లి తెదేపా సీనియర్ నాయకులు కోడాలి రవికుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులు అయిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమన్యాయం జరిగిందంటే తెదేపా పాలనలోనేనని, అనేక పథకాలు ప్రకటించి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో శివ, మేక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పనులు వేగవంతం చేయాలి..

-మొదటి పేజి తరువాయి

అధికారులతో మంత్రి మెదక్ - సిద్ధిపేట హైవేకు సంబంధించి రీచ్-1, రీచ్-2 పనులపై సమీక్షించారు. రీచ్ -1 నేషనల్ హైవే సిద్ధిపేట జిల్లాలోని పోతారెడ్డిపేట్ నుంచి రంగధాంపల్లి బ్రిడ్జి వరకు, రీచ్ -2 నేషనల్ హైవే మెదక్ జిల్లాలో మెదక్ టౌన్ నుంచి నిజాంపేట వరకు నిర్మాణం సాగనున్నట్లు మంత్రి తెలిపారు. మెదక్ నుంచి సిద్ధిపేట వరకు రూ.882.18 కోట్లతో, 69.97 కిలోమీటర్ల వరకు 4 లైన్‌రోడ్, మెదక్ జిల్లాలో 33.676 కిలోమీటర్లు, సిద్ధిపేటలో 36.302 కిలోమీటర్లలో నాలుగు వరుసల రోడ్డు వేయనున్నట్లు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లాలో పోతిరెడ్డిపేట్, అక్బర్ పేట్, చిట్టాపూర్, హబ్సీపూర్, ధర్మారం, తిమ్మాపూర్, ఇర్కోడు, బూరుగుపల్లి గ్రామాలతో పాటు సిద్ధిపేట పట్టణ పరిధిలో.. మెదక్ జిల్లాలో టౌన్‌తో పాటు పత్తూరు, అక్కన్నపేట్, రామాయంపేట్, కోనాపూర్, నందిగామా, నిజాంపేట్ గ్రామాలలో నాలుగు వరుసల రోడ్లు వస్తాయని.. దాంతో ఆయా గ్రామాల రూపురేఖలు మారనున్నట్లు పేర్కొన్నారు.

నేషనల్ హైవే రోడ్డు సాగే గ్రామాల వెంట 4 లైన్ రోడ్, స్ట్రీట్ లైట్స్, ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా రేలింగ్, ఇరువైపులా వర్షపు నీరు నిలువకుండా సైడ్ డ్రైన్లు, ఫుట్ పాత్‌లు నిర్మించాలని మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. సిద్ధిపేటలో ఎన్‌సాన్‌పల్లి జంక్షన్ నుంచి రంగధాంపల్లి బ్రిడ్జి వరకు రెండు వరుసల రోడ్డుతో పాటు ఇరు వైపులా స్థానిక ప్రజల సౌకర్యార్థం సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్‌సాన్‌పల్లి సర్కిల్ వద్ద వెహికల్ అండర్ పాస్, సిద్ధిపేటలో హైదరాబాద్ %--% కరీంనగర్ - రామగుండం రోడ్ వద్ద వెహికల్ ఓవర్ పాస్ నిర్మించనున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు పేర్కొన్నారు. మెదక్‌లో రామాయంపేట ఎన్‌హెచ్ 44ను క్రాస్ చేసేందుకు వెహికల్ అండర్ పాస్, గజ్వేల్ రోడ్‌లో రామాయం పేట సమీపంలో మరో వెహికల్ అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్కన్నపేట వద్ద వెహికల్ ఓవర్ పాస్ నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. మెదక్ జిల్లాలో అక్కన్నపేట్ వద్ద రైల్వే ట్రాక్ ఉండటంతో అక్కడ వాహనాల పోయేందుకు రైల్ అండర్ బ్రిడ్జి నిర్మించనున్నట్లు మంత్రికి తెలిపారు. రోడ్ నిర్మాణంతో సిద్ధిపేటలో నాలుగు మేజర్ జంక్షన్లు, 19 మైనర్ జంక్షన్లు మెదక్ జిల్లాలో నాలుగు మేజర్ జంక్షన్లు, 15 మైనర్ జంక్షన్లు అభివృద్ధి కానున్నాయని వివరించారు. రామాయంపేటలో 2.65 కిలోమీటర్లు బైపాస్ రోడ్ రానున్నట్లు మంత్రికి వివరించారు. పనుల కోసం మెదక్‌లో 26.82 హెక్టార్లు, సిద్ధిపేటలో 18.25 హెక్టార్ల భూసేకరణ, మెదక్ జిల్లాలో 9.35 హెక్టార్ల అటవీ భూమి సేకరించాల్సి ఉందని అధికారులు చెప్పారు. భూసేకరణకు సంబంధించి పనులు వేగవంతం చేయాలని మంత్రి హరీశ్‌రావు అధికారులను ఆదేశించారు. అటవీ భూముల సేకరించాల్సి ఉండడంతో ఫారెస్ట్ అధికారులతోనూ మాట్లాడారు. ఆర్‌యూబీలు, ఆర్‌వీఓబీలు నిర్మించే చోట్ల వర్షాకాలంలో నీరు నిలువకుండా చూడాలని, అందుకు అనుగుణంగా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైవేలతో గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ నేషనల్ హైవే విభాగం ఈఈ ధర్మారెడ్డి, ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు, నిర్మాన సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మా ఓటు బ్యాంక్ బీజేపీకి టర్న్ అయ్యింది

-మొదటి పేజి తరువాయి

ప్రధాన పార్టీలు మునుగోడు ఉప ఎన్నికలో 500 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రజల కోసం జరిగింది కాదు.. ఓట్లను డబ్బుతో కొనడం కోసమే జరిపినట్లుందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో డబ్బు.. మంది మార్బలం.. మద్యం పంపిణీ చేసి.. ప్రలోభాలకు గురిచేస్తే.. బీజేపీ నేతలు కేంద్ర మంత్రులు, ఎంపీల ద్వారా డబ్బు విచ్చలవిడిగా పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే కోవర్టు రాజకీయాలే ప్రధానపాత్ర పోషించాయని..కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోవర్ట్ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీని డ్యామేజ్ చేశాయని ఆరోపించారు. ఈ విషయం హైకమాండ్ దృష్టికి కూడా వెళ్లిందని.. వెంకట్ రెడ్డిపై హై కమాండ్ చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంత అనైతిక రాజకీయాలను తానెప్పుడూ చూడలేదన్నారు. మునుగోడులో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ధనబలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశాయని పాల్వాయి స్రవంతి ఆరోపించారు.

## రాష్ట్రంలో 14 మంది అడిషనల్ కలెక్టర్ల బదిలీ

-మొదటి పేజి తరువాయి

డిపార్ట్‌మెంట్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అశ్విని తానాజీ వాంఖడేను వరంగల్ అడిషనల్ కలెక్టర్ గా బదిలీ చేయగా.. అక్కడ పనిచేస్తున్న హరిసింగ్?ను బదిలీ చేసింది. మంద మకరందున జగిత్యాలకు బదిలీ చేయగా.. ఇక్కడ పనిచేస్తున్న జడల అన్సారీని అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్?మెంట్?లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ప్రఫుల్ దేశాయ్?ను జనగామకు బదిలీ చేయగా.. అబ్దుల్ హమీద్?ను అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్?మెంట్?లో రిపోర్ట్ చేయాలని చెప్పింది. అభిషేక్ అగస్త్యను మేడ్చల్ మల్కాజ్?గిరి జిల్లాకు బదిలీ చేయగా.. ఇక్కడ పనిచేస్తున్న జాన్ శ్యామ్ సన్ ను అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్?మెంట్?లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. అపూర్వ చౌహాన్?ను జోగులాంబ గద్వాల అడిషనల్ కలెక్టర్ గా నియమించింది.

# జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే లక్ష్యం

**హైదరాబాద్, :** తమకు ఎలాంటి రాజకీయాలు లేవని, పోరాటాలే తమ ఊపిరి, జర్నలిస్టుల సంక్షేమమే జెండా, ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విరాహత్ అలీ స్పష్టం చేశారు.

సోమవారం నాడు ఆబిడ్స్ లోని మీడియా ప్లస్ హాలులో జరిగిన హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్.యూ.జే) ద్వితీయ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 65ఏండ్ల సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగి ఉన్న తమ సంఘం నాటి నుండి నేటి వరకు నైతిక విలువలకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రొఫెషనల్ ట్రేడ్ యూనియన్ గా వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని చూరగొంటుందని విరాహత్ అన్నారు. ఇవ్వాళ జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాటాల ఫలితంగా సాధించినవేనన్నారు. కొన్ని శక్తులు వారి స్వప్రయోజనాల కోసం జర్నలిస్టుల ఐక్యతను విచ్చిన్నం చేస్తూ, జర్నలిజం వృత్తికి ఉన్న గౌరవాన్ని పాలకులకు తాకట్టుపెట్టడం సహించరానిదన్నారు. అలాంటి వైఖరిని నిరసిస్తూ రాష్ట్రంలో వేలాది మంది జర్నలిస్టులు పోరాట పటిమ కలిగివున్న టీయూడబ్ల్యూజే - ఐజేయును ఆదరిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(ఐజేయూ) జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే, దేశంలో ఐజేయూ సంఘాలు జర్నలిస్టుల హక్కుల సాధన, మీడియా పరిరక్షణ కోసం ఎనలేని పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. టీయూడబ్ల్యూజేకు గుండెకాయ లాంటి హెచ్.యూ.జేకి గొప్ప చరిత్ర వుందని, ఎందరో పాత్రికేయ దిగ్గజాలు, జాతీయ, రాష్ట్ర సంఘాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్న నాయకులు హెచ్.యు.జే నుండి పుట్టుకొచ్చిన వారేనని నరేందర్ రెడ్డి అన్నారు. హెచ్.యు.జే అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఎం.ఏ.మాజీద్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు కే.సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికలు మరియు మేగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి విష్ణుదాస్ శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు,



రాష్ట్ర నాయకులు ఏ.రాజేష్, టి.కోటిరెడ్డి, కిరణ్, వెలజల చంద్రశేఖర్, వరకాల యాదగిరి, హాబీబ్ జిలానీ, అయిలు రమేష్, బి.స్వామి, రాములు, హెచ్.యు.జే ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారులు రాంచందర్ తదితరులు పాల్గొనగా, హెచ్.యు.జే కార్యదర్శి శిగా శంకర్ గౌడ్ తన నివేదికను సభలో ప్రవేశపెట్టారు.

**మహాసభ తీర్మానాలు**

జర్నలిస్టుల ప్రధాన సమస్యలపై హెచ్.యు.జే మహాసభ చర్చించి 5 తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించింది.

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే హెల్త్ కార్డులు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిసులందరికీ ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరీ చేయాలని మహాసభ డిమాండ్ చేసింది.

**హెచ్.యూ.జే అధ్యక్ష, కార్యదర్శులుగా శంకర్ గౌడ్, షౌకత్**

దాదాపు 250 మంది జర్నలిస్టుల సమక్షంలో జరిగిన హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్.యు.జే) నూతన కార్యవర్గ ఎన్నికలో అధ్యక్షులుగా శిగా శంకర్ గౌడ్, కార్యదర్శిగా అబ్దుల్ హమీద్ షౌకత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా వి.వెంకటాచారీ, నాయీమ్ వజహత్ , వి.లక్ష్మణ్ యాదవ్, అక్తర్ హుసేన్, జే.పీ.చారీ, సహాయ కార్యదర్శులుగా కె.మహేందర్ రెడ్డి, ఆదీల్ అహ్మద్, ఎన్. మల్లికార్జున్ రెడ్డి, కే. సంతోష్ కుమార్, షేక్ రఫియుద్దీన్, కోశాధికారిగా కే.శ్రవణ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇబ్రహీం అలీ, సాంస్కృతిక కార్యదర్శిగా అమరేశ్వర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎన్.శ్రీనివాస్ రెడ్డి, టి.నాగరాజు గుప్త, సాజిదా బేగం, గౌస్ మోహియుద్దీన్, బి.వెంకటయ్య, హుసేని ఇక్బాల్, ప్రతిభా దేవి, కే. మల్లేష్, మహ్మద్ సుల్తాన్, ముత్యాల శ్రీనివాస్, పి.శ్రీనివాస్ రెడ్డి, సి.గిరిబాబు, వి.సాయిరాం, సి. హెచ్.పవన్, బి.భారతా చారీ, ప్రకాష్, మహ్మద్ జవేద్ అలీ ఖాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.మల్లయ్య ప్రకటించారు.

## తెలంగాణలో ముగిసిన భారత్ జోడో యాత్ర

-మొదటి పేజి తరువాయి

రాత్రి మహారాష్ట్ర పీసీసీ అధ్యక్షులకు యాత్రను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అప్పగించారు. తెలంగాణలో రాహుల్ నిర్వహించిన భారత్ జోడో యాత్రకు జనం నీరాజనాలు పలికారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నీ తానై జోడోయాత్ర విజయవంతానికి శ్రమించారు. భారత్ జోడో యాత్రకు 16 కమిటీలు వేసి అద్భుతంగా యాత్రను నిర్వహించారు. 375 కిలోమీటర్ల రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 15 కిలోమీటర్లు, సాయంత్రం 4 గంటల నుంచి 10 కిలోమీటర్ల యాత్ర సాగింది.

19 అసెంబ్లీ నియోజక వర్గాల్లో, 7 పార్లమెంట్ నియోజక వర్గాలలో సాగిన యాత్రలో ప్రతి రోజు సాయంత్రం కార్నర్ సమావేశాలు నిర్వహించారు. హైదరాబాద్ లో నవంబర్, 1,2 తేదీలలో యాత్ర సాగింది. చారిత్రక చార్మినార్ వద్ద నుంచి నగరం నడిబొడ్డు నుంచి రాహుల్ పాదయాత్ర ముందుకు సాగింది. ప్రతి రోజు మధ్యాహ్నం వివిధ సంఘాలతో సమావేశమై వారి సమస్యలపై చర్చలు జరిపారు. సామాజిక సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, జర్నలిస్టులు, రైతులు తదితరులతో రాహుల్ సమావేశమయ్యారు. ప్రతిరోజూపాదయాత్రలో చాలా ఉత్సాహంగా పాల్గొన్న రాహుల్ కు తెలంగాణ సమాజం సంపూర్ణ మద్దతు పలికింది. దారి పొడవునా స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు రాహుల్ తో కరచాలనాలకు, ఫోటోలకు ప్రాధాన్యత ఇచ్చారు. పాదయాత్ర మధ్యలో పిల్లలతో, రైతులతో, వృద్ధులతో, కార్మికులతో ఆగి మరీ రాహుల్ ఫోటోలు దిగారు. ఒకసారి క్రికెట్, ఒకసారి ఫుట్‌బాల్, లంబాడీ నృత్యాలు, బతుకమ్మలు ఆడారు. బతుకమ్మ లు, బోనాలు, సాగివసత్తులులతో నిర్వాహకులు స్వాగతాలు ఏర్పాటు చేశారు. పోతారాజులతో రాహుల్ నృత్యం చేశారు. బహిరంగ సభలలో భారత్ జోడో యాత్ర లక్ష్యాలను రాహుల్ వివరించారు. బీజేపీ మోడీ, టిఆర్ఎస్ కేసీఆర్ లపై పదునైన విమర్శలు చేసిన రాహుల్ తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలలో సరికొత్త జోష్ నింపారు.

## రాజకీయాల కోసం కోర్టులను వేదిక చేసుకోవద్దు

-మొదటి పేజి తరువాయి

హైకోర్టును ఆశ్రయించారని పిటి షనర్ తరపు న్యాయవాది చెప్పారు.ఈ కేసుపై విచారణను వచ్చే సుప్రీం సోమవారానికి వాయిదా వేసింది. మరోవైపు మొయినాబాద్ ఫాంహౌస్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రామచందర్ రావు వాదనలు వినిపించాయి. పిటిషనర్ కు అసలు పిటిషన్ వేసే అర్హత లేదన్నారు అడిషనల్ అడ్వకేట్ జనరల్. ఎమ్మెల్యేల కొనుగోలుతో పిటిషనర్ ప్రేమేందర్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ముగ్గురు మధ్యవర్తులు రామచంద్ర భారతి, నందకుమార్, సింహయాజిలు వచ్చి డీల్ చేశారని.. ముగ్గురిపై మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. నిందితులపై పలు సెక్షన్స్ తో పాటు ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయని తెలిపారు ఏఏజీ. FIRలో ఎక్కడా పిటిషనర్ పేరు లేదన్నారు. బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని పిటిషనరే చెపుతున్నాడని.. ఏం సంబంధంలేని బీజేపీ తరఫున పిటిషన్ ఎలా వేస్తాడని.. సీబీఐకి ఇవ్వమని ఎలా అడుగుతాడని కోర్టుకు తెలిపారు ఏఏజీ రామచందర్ రావు. పార్టీ పక్కా ప్లాన్ తోనే ఇదంతా చేసిందని బీజేపీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పోలీసులు కేసును పారదర్శకంగా దర్యాప్తు చేయటంలేదన్నారు. కేసును సీబీఐ దర్యాప్తు చేస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. సీబీఐ కాకపోయినా సిట్టింగ్ జడ్జి తో సిట్ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని కోర్టును కోరారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో పోలీసులు ప్రవర్తించిన తీరు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. మీడియా కు ముందే సమాచారం ఇచ్చారని.. అన్ని ప్రసార మధ్యమాల్లో ప్రచారాలు జరిగాయన్నారు. ఇదంతా ఒక డ్రామాలాగా ఉందన్నారు బీజేపీ తరఫు అడ్వకేట్. పోలీస్ కమిషనర్ స్పాట్ లోనే ఎలాంటి ఇన్వెస్టిగేషన్ చేయకుండా కోట్ల రూపాయల డబ్బులు ప్రలోభాలు చూపారని చెప్పారని కోర్టుకు తెలిపారు. కేసును సీబీఐ తో దర్యాప్తు చెస్తేనే అసలు నిజాలు బయటకు వస్తాయని తెలిపారు అడ్వకేట్.

## విద్యాశాఖ మంత్రి వచ్చి నాతో మాట్లాడాలి

-మొదటి పేజి తరువాయి

కమిషన్ (యూజీసీ) అభిప్రాయాన్ని కూడా గవర్నర్ కోరారు. వాస్తవానికి కామన్ రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటు బిల్లును వర్షాకాల సమావేశాల సందర్భంగా సెప్టెంబరు 13నే రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత దాన్ని అసెంబ్లీ సచివాలయం నుంచి గవర్నర్ ఆమోదానికి పంపారు. సాధారణంగానైతే ఉభయసభలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్ వారంలోగా సంతకం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతారు. అనంతరం న్యాయశాఖ గెజిట్లు విడుదల చేయగానే ఆ బిల్లులు అమల్లోకి వస్తాయి.

## క్లీన్ చిట్ వచ్చాకే భారత్ జోడో యాత్రలో పాల్గొంటా

-మొదటి పేజి తరువాయి

రిప్లై ఇచ్చానని తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని.. నియోజకవర్గ పనుల కోసం తిరుగుతున్నానని స్పష్టం చేశారు. తారిక్ అన్వర్ అందుబాటులో లేరని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేస్తున్న సమయంలో రాష్ట్రంలో ఉండకుండా విదేశాలకు వెళ్లారన్న విమర్శలకు కోమటిరెడ్డి బదులిచ్చారు. షోకాజ్ నోటీసు వచ్చినప్పుడు పాదయాత్రలో ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. తనకు క్లీన్ చిట్ వచ్చాక భారత్ జోడో యాత్రలో పాల్గొంటానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## మోడీ, కేసీఆర్ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేశారు

-మొదటి పేజి తరువాయి

విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. మేధావులు, ఉద్యమకారులు కేసీఆర్‌కు ఎందుకు లొంగిపోయారని ప్రశ్నించారు. అమరుల త్యాగాలను మరిచిపోవొద్దని..అమరుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకుల మీద లేదా అని ప్రశ్నించారు. రైతులు కష్టపడి పండించిన పంటను కొనలేని ప్రభుత్వాలు ఉంటే ఎంత.. పోతే ఎంత అని రేవంత్ విమర్శించారు. పండించిన పంటను కొనని ప్రభుత్వాలకు రైతులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మోడీ పాలనలో దేశం ప్రమాదాల వైపు వెళ్తుందని..వీటిని చూడలేక రాహుల్ పాదయాత్రతో కదంతొక్కారని చెప్పారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడుందా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబం మీద అవినీతి ఆరోపణలు చేస్తే పురుగుల పడిపోతారని మండిపడ్డారు. రాష్ట్రంలో 16 రోజుల పాటు అలుపెరగకుండా పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని నిలబడ్డారని చెప్పారు. ఈ పాదయాత్రలో లక్షలాది మంది ప్రజలు తమ సమస్యలను రాహుల్ కు చెప్పుకున్నారన్నారు. రాహుల్ పాదయాత్రలో పాల్గొనడం తన అదృష్టమని చెప్పారు.

## కాంగ్రెస్ ట్విట్టర్ అకౌంట్ బ్లాక్ చేయాండి

-మొదటి పేజి తరువాయి

పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.రాహుల్ గాంధీ ఇటీవల కర్నాటకలో భారత్ జోడో యాత్ర చేపట్టారు. అయితే కాపీరైట్ రూల్స్ ఉల్లంఘించి కేజీఎఫ్2 లోని పాటలను ఉపయోగించారని ఎంఆర్టీ మ్యూజిక్ సంస్థ కోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌లో రాహుల్ గాంధీ సహా ముగ్గురు సీనియార్ నాయకులపై ఆరోపణలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన బెంగళూరు కోర్టు కాంగ్రెస్ ట్విట్టర్ అకౌంట్ తో పాటు భారత్ జోడో యాత్ర అకౌంట్ ను సైతం తాత్కాలికంగా బ్లాక్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# మునుగోడు ఉప ఎన్నికలో టి. ఆర్. యస్.విజయం పై మెదక్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన

## బిషప్ డా దుర్గం ప్రభాకర్, బి. యస్. రూబెన్, జాటోత్ డేవిడ్ రాజు



ఈ రోజు సోమవారం సి. యస్. ఐ. ప్రాఖ్యాతి గాంచిన మెదక్ చర్చ్, మెదక్ జిల్లా లో మునుగోడు ఉప ఎన్నికలో టి.ఆర్.యస్. విజయకేతనం సాధించిన ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ను సంపాదించుకొన్న అపర చాణక్యులు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తన ఆధ్వర్యంలో వరుసగా హుజూర్ నగర్,నాగార్జునసాగర్, ఇప్పుడు మునుగోడులో ప్రభంజనం సృష్టించిన సందర్బంగా వారి కొరకు రాష్ట్ర క్రైస్తవ నాయకులు బి. యస్. రూబెన్, ఉమ్మడి జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్. డా దుర్గం ప్రభాకర్, చార్లెట్ హెూం వ్యవస్థాపక అధ్యక్షులు జాటోత్ డేవిడ్ రాజు,మెదక్ జిల్లా అధ్యక్షులు రెవ. ఎన్. బి. సంజీవ రావు,ప్రత్యేక ప్రార్థనలు చేసినారు.ఈ సందర్బంగా బిషప్ డా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ విజయంలో కీలకపాత్ర వహించిన జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి కి,యేసు క్రీస్తూ దయ, కరుణ హస్తం తోడుగా ఉందని, ఇంకా ఎన్నో విజయాలు సాదించాలనీ, పెద బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి మంచి ఆయురారోగ్యలతో ఉండాలని,అన్నీ వర్గాల ప్రజలకు వారు చేసే గొప్ప సేవనే వారికీ మంచి జరిగించ్చిందని సీఎం కెసిఆర్ వెంటే ఉమ్మడి జిల్లా మరియు రాష్ట్ర ప్రజలు వున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ (యస్) మండలం అధ్యక్షులు పాస్టర్ యడవల్లి అబ్రాహాము, సీనియర్ పాస్టర్ పి. వి బోయాజ్, ఆదిమూళ్ళ బాబు,గజ్వేల్ నియోజకవర్గం ట్రెజరర్ పాస్టర్ యం. జయంత్,గజ్వేల్ మండలం ఇంచార్జి పాస్టర్ డి. మైకేల్, పాస్టర్ జాకర్య, పాస్టర్ జోసెఫ్,మెదక్ నియోజకవర్గం ట్రెజరర్ వి. సల్మాన్ రాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు బి.యోహాను,మెదక్ పట్టణ ఉపాధ్యక్షులు బి. హనోక్, చిన్న శంకరంపేట్ మాజీ అధ్యక్షులు జి. నతనియల్ తదితరులు పాల్గొన్నారు

## ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు.



కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని, చిన్న కొడ ప్గల్ గౌరారం గ్రామాలలో గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ ఆధ్వర్యంలో, 369 పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు డాక్టర్ సంతోష్ కుమార్, వేసినట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. కావున పాడి రైతులు అందరూ తప్పనిసరిగా, వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో, వార్డు మెంబర్లు సాయిలు, పోచయ్య, గోపాలమిత్ర సంగమేశ్వర్, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిట్లంలో కార్తీక పౌర్ణమి దీపారాధన ఉత్సవాలు.





కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని శివాలయంలో అయ్యప్ప ఆలయంలో పీఠాధిపతి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు అనంతరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపారాధన చేసి అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరిపారు. అనంతరం స్నేహ బంద్ గ్రూపు 9 సంవత్సరాల నుండి అయ్యప్ప స్వామి వారికి పూజలు కార్తీక పౌర్ణమి ఉత్సవాలు చేస్తున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో నాయకులు నర్సాపూర్ జగదీష్ మంచి శశిధర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సహస్ర దిపోత్సవాలు

- సహస్ర దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య.



పరమ పవిత్ర కార్తీక పౌర్ణమి రెండో సోమవారం సందర్భంగా నేడు టేకులపల్లి గ్రామ పంచాయతీలో గల శివాలయం,గోల్యాతండా గ్రామ పంచాయతీలో గల శ్రీ జానకీ కోదండ రామాలయం నందు ఏర్పాటు చేసిన సహస్ర దీపోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య.ఈకార్యక్రమంలో వారివెంట ఎంపీపీ భూక్యా రాధా, సర్పంచులు కోరం ఉమా బి సురేందర్, బోడా నిరోషా ,మంగీలాల్,ఎంపీటీసీ జాలాది అప్పారావు, నాయకులు మూడ్ సంజయ్, బోడా మంగీలాల్,గడ్డం మధు రెడ్డి, బానోత్ రవి,రావూరి సతీష్,రేఖా శివాజీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అణుపురంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం...



(కాప్రా /శుభ తెలంగాణ )కార్తీక సోమవారం పర్వదినం పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని అణుపురం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అణుపురంలో కార్తీక సోమవారం వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహకులు పోట్లూరి రామకృష్ణ రావు,డాక్టర్ వాసుదేవ్ లు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాలని వాసుల సహాయంతో కార్తీక వన భోజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వనభోజనం కార్యక్రమంలో సుమారు 100 కుటుంబాలు పాల్గొన్నాయని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంత్యాక్షరి,తంబోలా,పాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అణుపురం వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి ఆనంద్ నాయుడు, విజయ లక్ష్మి,అశా తులి,అమ్మజి,సులోచన,మీనాక్షి, లక్ష్మణ శాస్త్రి,ఏ ఎస్ మూర్తి,రామచందర్ గౌడ్, ఆశిషా,రఘురామాన్,కాలని వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్





సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం రామచంద్రపురం, రెడ్డిగూడెం, కుంటపల్లి, ముకుందపురం, చందుపట్ల గ్రామలలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో తుంగతుర్తి ఏమ్మెల్యే డా ' గదారి కిషోర్ కుమార్ ఆదేశానుసారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించన సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ . ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ....రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ కు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు, దళారుల మాటలు నమ్మి రైతులు మొసపోవొద్దు అని అన్నారు.. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ ధాన్యానికి 2060/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2040/- రూపాయలు మద్దతు ధర రైతులకు అందిచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అమీన్ సింగ్, ఎంపీడీఓ సరోజినీ,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ రవీందర్ రావు,వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,తెరాస జిల్లా నాయకులు గుడ్ల వెంకన్న, సర్పంచ్లులు వెలుగు వెంకన్న, బరపాటి ఉపేందర్,అక్కిరెడ్డి జ్యోతి/ఉపేందర్ రెడ్డి, కస్తూరి రాణి/ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ నాగేల్లి శ్రీలత /శ్రవణ్ కుమార్ మరియు గ్రామ రైతు బంధు అధ్యక్షులు తాందరి ప్రతాప్, ఫారిద్, ఏపీఎం మహేష్, సీసీ నాగార్జున,రమేష్,ఏఇవో రాకేష్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ సర్టిఫికెట్ ప్రక్రియపై నిర్లక్ష్యం

- అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సేవాలాల్ సేన

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్ ఎస్సై పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఈనెల 10వ తారీఖు వరకు గడువు ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే గిరిజన విద్యార్థులకు ఏజెన్సీ సర్టిఫికెట్ మంజూరు పట్ల అధికారుల నిరంకుశ వైఖరిని సేవాలాల్ సేన ఖండిస్తూ గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును అందజేశారు. అత్యంత ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులకు తాము నివసించే ప్రాంతాలను బట్టి ఏజెన్సీ సర్టిఫికెట్ ఇవ్వటం లేదని ఈ సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు తహసిల్దార్ ఆఫీస్ ముందు బారులుతిరుతున్నారని గిరిజన విద్యార్థులకు వేగంగా అధికారులు ఏజెన్సీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని వారు కోరారు. దీనికి అధికారులు తగిన చొరవ తీసుకొని సకాలంలో వారికి సర్టిఫికెట్లు అందించవలసిందిగా గిరిజన సంఘ నాయకులు గిరిజన సేన తరుపున జిల్లా కలెక్టర్ కి దరఖాస్తును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్మావత్ హరి నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు గుగులోతు భద్రు నాయక్, పాల్వంచ మండల ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ను ఆవిష్కరించిన ఎంపీపీ,ఎంపీడీఓ




ఫోటోటెక్ మరియు తెలంగాణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18,19, 20, తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో వాల్ పోస్టర్లను తల్లాడ మండల ఫోటో మరియు వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు,ఎంపీడీఓ బి రవీంద్రారెడ్డి,ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, జీవీఆర్,కేతినేని చలపతిరావు, తల్లాడ మండల ఫోటో మరియు వీడియో గ్రాపర్స్ అసోసియేషన్ సభ్యులు గురిజాలనారాయణరావు, గుమ్మా నరేష్,షేక్ ఆసిఫ్, ఓంకార్,జి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయాలనే బీజేపీ కి, మునుగోడు ఓటమి ఒక గుణ పాఠం

- గుండు వెంకటనర్సు
- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి




ప్రజా సంక్షేమాన్ని మరచి, దేశంలో రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వాలపై దాడులు చేయించి, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను, డబ్బుల ఎరవేసి, పదవుల ఆశతో, కాంట్రాక్ట్ ల పేరుతో ప్రలోభాలకు గురిచేసి, బీజేపీ యేతర ప్రభుత్వాలను విచ్ఛిన్నం చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయ్యాలనే బీజేపీకి, మునుగోడు ఓటమి గుణపాఠం అని, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆయన మోత్కూరు లో పత్రికా ప్రతినిధుల తో మాట్లాడుతూ.. ప్రలోభాలతో, మునుగోడులో ఉప ఎన్నికను సృష్టించి, తెలంగాణాలో అలజడి లేపి, బలపడాలని చూస్తున్న బీజేపీని, రాష్ట్రంలో అడ్డుకునేందుకే, తెరాసకు వామపక్షాలు మద్దతును ఇచ్చాయని, దానికి స్వలాభాలకోసం, కాంట్రాక్టుల కోసం, పూటకో పార్టీని మార్చే వ్యక్తులు, నిరంతరం ప్రజాసమస్యల పై పనిచేసే, కమ్యూనిస్టులను డబ్బుకు అమ్ముడు పోయారని అనేందుకు సిగ్గు పడాలని అన్నారు. కేంద్రంలో పెట్టుబడి దారులకు అనుకూల విధానాలు అవలంభిస్తూ, పేద, మధ్యతరగతి ప్రజలపై మేయలేని భారాలు వేస్తుందని, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చకొట్టి, లబ్ధిపొందాలనే కుట్రలతో మోడీ ప్రభుత్వం అర్ యస్ యస్ విధానాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై, మైనార్టిలపై, కమ్యూనిస్టులపై, దాడులు పెరిగాయని, ఒకే దేశం, ఒకే మతం, ఒకే భాష, అన్న సిద్ధాంతాన్ని అమలు చేసేందుకే, కేంద్ర ప్రభుత్వం తమ శక్తి యుక్తులను వియోగిస్తూ, రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చేస్తున్నాయని, ఇది దేశానికి, ప్రజా స్వామ్యానికి ప్రమాదకరమని, దీన్ని ప్రజలు, ప్రజా స్వామ్యావాదులు, ప్రతిఘటించాలని కోరారు.

# క్రిషి విజ్ఞాన్ ఫామ్ ఆయిల్ అగ్రికల్చర్ ట్రైనింగ్ పోగ్రం.

- సీసీ రోడ్ల పనులు పరిశీలన:జడ్పీటీసీ



నేడు కార్తికపౌర్ణమి సందర్భంగా గూడూరు మండల ప్రజలు అయూఆరోగ్యాలతో సత్యశ్యామలంగా ఉండాలని మండల కేంద్రంలో గల పురాతనమైన శివాలయనీ దర్శించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.గూడూరు జడ్పిటిసి సుచిత్రబాలు నాయక్అనంతరం గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేం.వెంకటకృష్ణ రెడ్డి గారి ఇంటికి చేరుకుని స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం గూడూరు మండలం వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన క్రిషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫామ్ ఆయిల్ అగ్రికల్చర్ ట్రైనింగ్ పోగ్రం కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూడూరు మండలంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలోమండల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నయబ్ తహసిల్దార్ గా ప్రవీణ్ కుమార్



యాచారం మండలం నూతన డిప్యూటీ తహసిల్దార్ గా జి ప్రవీణ్ కుమార్ సోమవారం నాడు పదవి బాధ్యతలు తీసుకున్నారు. నూతన డిప్యూటీ తాసిల్దారు మహేశ్వరం మండలం నుండి యాచారం బదిలీపై వచ్చారు యాచారంలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ వినోద్ కుమార్ ప్రస్తుతము కడ్తాల్ మండల్ బదిలీపై వెళ్లారు. నూతనడిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ యాచారం తాసిల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన పై అధికారుల సమక్షంలో చర్చించి సమస్యలు పరిష్కరించే దశగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# దేశంలోనే మూడవ అఖండ జ్యోతిగా పేరు గాంచిన పాలకుర్తి అఖండ దీపోత్సవం......

- దక్షిణ భారత దేశంలోనే మూడవ అఖండ జ్యోతి.....
- జనగామ జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహా స్వామి
- దేవాలయం గుట్టపై కార్తీక మాసం సందర్భంగా అఖండ దీపాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెలిగించారు.
- ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఉత్తర కాశీపీఠాధిపతి స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి హాజరయ్యారు.





మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ,సిఎం కెసి ఆర్ ఆశీర్వాదంతో... 100 కోట్లతో పాలకుర్తిని అభివృద్ధి చేస్తున్నం. పాలకుర్తి, వల్మీడీ, బమ్మెరలను ప్రగతి పథంలోకి తెస్తున్నం గతంలో పాలకులు ఈ దేవాలయాలను పట్టించుకోలేదు కేవలం దాతల సాయంతోనే ఈ దేవాలయాలను నడిచేవి తెలంగాణ వచ్చాకే, కెసి ఆర్ సిం అయ్యాకే, తెలంగాణ దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చింది. పాకులర్తి దేవాలయానికి కూడా సిఎం కెసి ఆం గారు నిధులిచ్చి అభివృద్ధి చేస్తున్నారు. స్థానిక నాయకులు కూడా ఇందుకు క్రుషి చేస్తున్నారు. దక్షిణ భారత దేశంలోనే మూడవ అఖండ జ్యోతిగా పేరు గాంచిన పాలకుర్తి అఖండ దీపోత్సవం అరుదైన హరిహర క్షేత్రం... అత్యంత మహిమాన్వితైన దేవాలయం.. ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమం ఎంతో పవిత్రం ఈ అఖండ దీ పొత్సవం కార్యక్రమంలో పాల్గొనడం మా పూర్వ జన్మ సుకృతం ప్రజలు సుఖ సంతోషాలతో, సకల సౌభాగ్యాలతో తులతూగాలని కోరుకుంటున్న ఆ స్వాముల వారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని కోరుకుంటున్నాను. అన్నారు. కాగా అంతకుముందు ఉత్తర కాశీపీఠాధిపతి స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా భక్తులు ఆడపడుచులు వేల సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆలయ పూజారులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు స్వామి వారి వస్త్రాలు బహూకరించారు. ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పుర ప్రముఖులు, ఈ.ఓ రజనీ కుమారి, అర్చకులు, ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ప్రజా ప్రతినిధులు..



దేవరుప్పుల మండలకేంద్రంల ోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి బాలికలకు వండిన ఆహా పదార్థాలన ు,రిజిస్టర్ లను తనిఖీ చేసిన 'జెడ్పిటిసి పల్ల భార్గవి, ఎంపిపి బస్వ సావిత్రి,వైస్ ఎంపిపి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి,సర్పంచ్ ఈదునూరి రమాదేవి,ఉపసర్పంచ్ తోటకూరి దశరథ,గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు',తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ విద్యార్థినిలకు టైం ప్రకారం వండిన వెంటనే ఆహారాన్ని వడ్డించాలని.. వంట సామాగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని.. మూత్రశాలలు,తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. విద్యార్థినిలకు ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లాలని.. ప్రిన్సిపాల్ సుకన్య కు,సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థినిలతో కలిసి భోజనం చేసిన ప్రజాప్రతినిధులు.

# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

## ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్





హనుమకొండ జిల్లా ధన్వంతరి సేవా సమితి-వరంగల్ వారి ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంటేశ్వర గార్డెన్లో జరిగే శ్రీ "వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వైభవం ఈ నెల 15న జరుగనున్న నేపథ్యంలో ఈ మహా దైవిక కార్యక్రమానికి భారీగా భక్తులు, ప్రముఖులు హాజరు కానున్న తరుణంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పలు శాఖల అధికారులతో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమన్వయ సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్, దేవాదాయ,పోలీస్,అగ్నిమాపక శాఖల అధికారులతో మరియు నిర్వహకులతో చీఫ్ విప్ సమావేశం నిర్వహించారు. వరంగల్ నగరం అత్యంత ప్రాచీనమయిన నగరంగా పేరుగాంచింది. అనేక వారసత్వ కట్టడాలకు వరంగల్ నిలయం కాబట్టి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ మహా కార్యక్రమన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీ వెంకటేశ్వర నిత్యోత్సవ నీరాజనము కార్యక్రమంలో ప్రవచన చక్రవర్తి డా,,చాగంటి కోటేశ్వర రావు చే శ్రీ వెంకటేశ్వర వైభవము ప్రవచన కార్యక్రమం ఉన్నందున ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్న సందర్భంగా పార్కింగ్, శానిటేషన్,వాలంటీర్,డ్రింకింగ్ వాటర్,భద్రత,అగ్నిమాపక శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని చీఫ్ విప్ అధికారులకు సూచించారు. అనంతరం గార్డెన్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ గిరి కుమార్,దేవాదాయ సహాయ కమిషనర్ సునీత,స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి-సురేందర్,మున్సిపల్, అగ్నిమాపక,పోలీస్ అధికారులు మరియు నిర్వాహకులు శ్రీనివాస చారి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఫాసిజం,మతోన్మాదం పై ప్రజా పోరాటాలు నిర్మించి ఐక్యంగా పోరాడుదాం





MCPI(U ) సదస్సులో కమ్యూనిస్టు పార్టీల నేతలు

MCPI(U ) జాతీయ 5వ మహాసభలు బీహార్ రాష్ట్రం లోని ముజఫర్ పూర్ లో 2022 నవంబర్ 12 నుండి15 వరకు జరుగనున్నాయి. ఈ సందర్భంగా "పెరుగుతున్న బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం" అనే అంశంపై ఈ రోజు బాగ్ లింగంపల్లి లోని ఓంకార్ భవన్, బి.యన్.హాల్ లో MCPI(U ) రాష్ట్ర ఆధ్వర్యం లో జరిగిన సదస్సుకు హాజరైన కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకత్వం హాజరై మాట్లాడుతూ..దేశంలో బిజెపి పాసిజం, మతోన్మాదం పై ప్రజా పోరాటాలు నిర్మించి ఐక్యంగా పోరాడుదాం అని అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. సదస్సు ప్రారంభం ముందు MCPI(U ) రాష్ట్ర కార్యదర్శి గాదగొని రవి గారు తీర్మానం ప్రవేశ పెట్టారు. అనంతరం గాదగోని రవి గారు మాట్లాడుతూ...బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మేధావులను,కవులను,కళాకారులను, హక్కుల నేతలను,జర్నలిస్టులను, రాజకీయ నాయకులను,ప్రజాతంత్ర వాదులను ఉపా,రాజద్రోహం,దేశద్రోహం,అర్బన్ నక్జల్ అనే ముద్ర వేసి జైల్లో పెడుతుందని అన్నారు. మతం మారున ఉన్మాదాన్ని సృష్టిస్తూ మైనార్టీల పై రకరకాల సాకులతో దాడులను తీవ్రతరం చేసిందని,మనువాద విధానంతో తినే తిండి,భాష,ఆచార వ్యవహారాల పై ఆంక్షలు విధించి పాలిస్తుందనీ అన్నారు. ప్రశ్నించే హక్కులు లేవని తన నియంతృత్వన్ని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. బి జె పి దాని విధానాలను బలపరిచే ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఐక్య ఉద్యమాలు చేపట్టాలని, అందుకు ఎంసిపిఐయు నిరంతర కృషి చేస్తుందని అన్నారు.

అంతరం CPI(ML ) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గుర్రం విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ.. కాషాయి కరణతో బిజెపి పార్టీ బలపడడం కాంగ్రెస్ లౌకికం పేరు కొనసాగిన మత విధ్వంసం కూడా కారణమే కేంద్ర, రాష్ట్రలను పాలించే వారు ప్రజలకు నష్టం కలిగించే విధానాలను సృష్టిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. SUCI(C ) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ సి హెచ్ మురాహరి గారు మాట్లాడుతూ..ఇది వరకు ప్రపంచ దేశాల లో నియంతృత్వం కార్మికా ప్రజా పోరాటాలతో అంచబడిందని మన దేశంలో బిజెపి మతోన్మాద విధానాలను ప్రజాపోరాటలతో కమ్యూనిస్టుల ఐక్యత తో తిప్పుకోవాలి అని అన్నారు. ఇంకా CPI ML న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చలపతి రావు, CPI(ML ) రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి సైదయ్యా తదితరులు మాట్లాడినారు.

MCPI(U ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ కుంభం సుకన్య గారి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రాష్ట్ర కార్యదర్శులకు సభ్యులు వనం సుధాకర్ వి తుకారాం నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి,పల్లె మురళి,ఈ. కిష్టయ్య మరియు ఈ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, బి యాదగిరి,దుర్గ ప్రసాద్, దేవనూరి లక్ష్మి, యాదగిరి ఇతరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ప్రారంభం





- బుగ్గ జాతరకు మరో పేరు దక్షిణ కాశి
- కార్తీక మాసం కావడంతో 15 రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు
- ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- మొదటి రోజు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలుచేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు
- బుగ్గజాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

మంచాల మండలంలోని ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. కార్తీక పౌర్ణమి మంగళవారం నుండి ప్రారంభమై నవంబర్ 23 వరకు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పది రోజుల పాటు నిర్విరామంగా జరిగే అతిపెద్ద జాతర ఇదే కావడం గమనార్హం. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కమిటీ, ప్రజాప్రతినిధులు, అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎంతో మహిమాన్విత మైన ఈ ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. కోరిన కోరికలు కొంగు బంగారంగా నిలుస్తున్న రామలింగేశ్వర ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని అక్కడి ప్రాంత ప్రజల అభిప్రాయం. పూర్వం రాముడు ఇక్కడ శివ లింగాన్ని నెలకొల్పి పూజించినట్టుగా పెద్దలు తరతరాలుగా చెప్తున్నారు. తర్వాత ఇక్కడ నీటి గుండంలో చిన్న నీటి బుడగ పుట్టిందని, ఏ కాలంలో అయినా ఎంత కరువొచ్చిన ఇక్కడ స్వచ్ఛమైన నీరు ఉబికి వస్తుంది. 14 వ శతాబ్దంలో రాచకొండ రాజులు రేచర్ల పద్మనాయక వంశస్తుల పరిపాలనలో ఈ బుగ్గ రామలింగేశ్వర స్వామి పూజలందుకున్నట్టు ప్రతీతి. నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజు రాత్రి నుంచి ఇక్కడ కార్తీక స్నానమాచరిస్తారు. చలిని కూడా లెక్క చేయకుండా భక్తులు ఇక్కడి నీటి గుండంలో స్నానాలు చేస్తారు. చాలా మంది భక్తులు స్వామి సన్నిధిలో ఒక రాత్రి నిద్ర చేసి మరుసటి రోజు స్వామి దర్శన అనంతరం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసుకొని అందమైన అడవిలో ఆనందంగా గడుపుతారు. స్వామి ఆలయం పక్కనే కబీర్ దాస్ మందిరం ఉన్నది . దీనిని హైదరాబాద్ కు చెందిన నర్సింహా బాబా అనే భక్తుడు కాశీలో ఉపదేశం పొంది 1975లో ఇక్కడ కబీర్ దాస్ ఆలయాన్ని నిర్మించి ఇక్కడే సజీవ సమాధి -అయ్యారు. కబీర్ దాస్ ఆలయానికి ఎదురుగా పెద్ద పుట్టతో ఉన్న నాగదేవత ఆలయం ఉన్నది. ఇక్కడ మహిళలు పెద్ద ఎత్తున నాగదేవత పుట్టలో పాలు పోసి పూజిస్తారు. ఈ ఆలయానికి స్థానిక భక్తులే కాక తెలంగాణ రాష్ట్ర త భక్తులు వచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఇక్కడ గుండంలోకి తూర్పు దిక్కు నుండి నీరువచ్చి మళ్లీ పడమరకు దిక్కున కొద్ది దూరం పారుతూ పోయి మళ్ళీ తూర్పుకు మళ్లీ ఆ నీళ్ళు బండ రాళ్లలోకి పోతాయి. కార్తీక పౌర్ణమి నాడు ప్రారంభమైన ఉత్సవాలకు రవాణా సౌకర్యాలు ఇబ్రహీంపట్నం డిపో నుండి ప్రత్యేకంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర పేరుతో ఆర్టీసీ బస్సులు నడుపుతారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com